ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
గురువారం 19-06-2025 పేజీలు : 6

# ప్లాంటేషన్ సర్వేను అడ్డుకున్న పోడు రైతులు

వీర్నపల్లి, జూన్ 18:



ఏళ్ల నుంచి సాగు చేసుకుంటున్న భూములను అటవీ శాఖ అధికారులు ప్లాంటేషన్ కోసం సర్వే చేయడం సరికాదని పోడు రైతులు మండిపడ్డారు. వీర్నపల్లి మండలం రంగంపేట గ్రామంలో 20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో మొక్కలు నాటేందుకు అటవీశాఖ అధికారులు బుధవారం సర్వే చేపట్టారు. విషయం తెలుసుకున్న అన్ని కులాల రైతులు అక్కడికి చేరుకొని మొక్కలు నాటొద్దని అధికారులను వేడుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 2005 సంవత్సరం తర్వాత ఆక్రమణకు గురైన అటవీ భూమిలో ప్లాంటేషన్ కోసం సర్వే చేస్తున్నామని అటవీశాఖ సెక్షన్ అధికారి పద్మలత రైతులకు వివరించారు. పోడు పట్టాల కోసం ప్రభుత్వాలను వేడుకుంటున్నామని ఏళ్ల క్రితం సాగుచేసిన భూములను అధికారులు సర్వే చేయడం సరికాదన్నారు. అధికారులు సర్వేను ఆపకపోతే పురుగుల మందు తాగే పరిస్థితి వస్తుందని రైతులు పేర్కొన్నారు. అక్కడి నుంచి రైతులను పంపించేందుకు అటవీ సిబ్బంది ప్రయత్నించినా వినకపోవడంతో అధికారులు వెనుదిరిగి వెళ్లిపోయారు.



# ఆర్టీసీ బాదుడు

- అన్ని రూట్లలో పెరిగిన చార్జీలు - టోల్ ప్లాజా రూట్లలో అధికం - పెరిగిన స్టూడెంట్‌పాస్‌రేట్లు

కరీంనగర్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గుట్టుచప్పుడు కాకుండా ఆర్టీసీ చార్జీలను పెంచి ప్రయాణికులపై భారం మోపింది. కరీంనగర్ రీజియన్ వ్యాప్తంగా కరీంనగర్-1, కరీంనగర్-2, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, సిరిసిల్ల, వేములవాడ, గోదావరిఖని, మంథని, హుస్నాబాద్, హుజూరాబాద్ డిపోలు ఉన్నాయి. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా టోల్ రేట్లను పెంచడంతో తెలంగాణరాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కూడా టోల్ ప్లాజా యూజర్ చార్జీలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. టోల్‌ప్లాజాలు ఉన్న ఉన్న రూట్లలోనే కాకుండా అన్ని రూట్లలో చార్జీలు ఒక్కసారిగా పెంచింది.

టోల్‌ప్లాజాలా మీదుగా వెళ్లే ప్రయాణికుడి నుంచి అదనంగా పది రూపాయలు వసూలు చేస్తున్నారు. హైదరాబాద్ రూట్‌లో రెండు టోల్ ప్లాజాలు ఉంటే ఇరవై రూపాయలు చార్జీలు వసూలు చేస్తున్నారు. ఒక్కో రూట్‌లో పది రూపాయల నుంచి 20 రూపాయల వరకు చార్జీలు పెంచారు. వేములవాడకు గతంలో 50 రూపాయలు ఉంటే 60, జగిత్యాలకు 70 ఉంటే 80, హుజూరాబాద్‌కు 60 నుంచి 70, హన్మకొండకు 100 నుంచి 110, వరంగల్‌కు 110 నుంచి 120, మంథనికి 100 ఉంటే 110, పెద్దపల్లికి 60 ఉండగా 70, సిద్దిపేటకు 100 ఉంటే 120, హైదరాబాద్‌కు 230 నుంచి 260 రూపాయలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

# మంత్రి పొంగులేటి, సిఎస్‌లను కలిసిన జిల్లా కలెక్టర్

హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 18, ప్రజా జ్యోతి.
రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్ బుధవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మొక్కను అందజేశారు. అదేవిధంగా సచివాలయంలోని సిఎస్ ఛాంబర్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావును జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.





# కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలలో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి :ఏ.ఐ.ఎస్.ఎఫ్

**ధనార్జనే ధ్యేయంగా పాఠశాలలో పుస్తకాలు, యూనిఫాం అమ్మకాలు**

**విద్య అర్హత లేని వారితో విద్య బోధన**

**పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారుల తనిఖీలు శూన్యం**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి,జూన్ 18.**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు నియంత్రించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ సూపర్డెంట్ రాజన్నకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసఫ్ లు మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్ లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, పాఠశాలలోనే పుస్తకాలు, యూనిఫామ్ అమ్ముతూ అక్రమంగా లక్షల రూపాయలను దోచుకుంటున్నారని అన్నారు.విద్యా అర్హత లేని వారితో విద్య బోధన చేయిస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో పేదలకు 25 శాతం ఉచిత విద్యను అమలు చేయాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలపై తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలను గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఫీజ్ నియంత్రణ చట్టాన్ని అమలుకు తీసుకురావాలని విద్యాలయాలను వ్యాపార సంస్థలుగా మార్చుకున్న స్కూల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని



పేద విద్యార్థులకు ఫీజులో 25% రాయితీని కల్పించాలని, జర్నలిస్టు పిల్లలకు 50% ఫ్లీజు లో రాయితీ కల్పించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లా విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ ప్రవేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టకపోతే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రవీణ్ జోసెఫ్ లు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు.కునూరి భగత్, మేడి శేఖర్, దొంతరపోయిన అజయ్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం పెద్ద చెరువు అక్రమ మట్టి నిల్వలపై

# అధికారుల చర్యలు శూన్యమేనా...!

**- అధికారుల కనుసన్నల్లో అక్రమ మట్టి తోలకాలు జరిగాయా...?**

**- అక్రమ మట్టి తవ్వకాలపై మౌనం ఎలా..?**

**బయ్యారం,జూన్ 18. ప్రజా జ్యోతి**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని బయ్యారం పెద్ద చెరువులో కొంతమంది ఇటుక బట్టి వ్యాపారులు ఎటువంటి అనుమతి లేకుండా చెరువు మట్టిని తరలిస్తూ చెరువు మెట్ట భూముల్లో డంపులుగా నిలువలు చేసుకున్నారని, మంగళవారం పత్రిక కథనాన్ని ప్రసారం చేసినా,అధికారులు చర్యలు తీసుకోవడానికి వెనక ముందు ఆడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.రాత్రి సమయమైతే చెరువులోనే జెసిబి యంత్రాలు, ట్రాక్టర్ల సహాయంతో యదేచ్ఛగా మట్టి తరలిస్తూ మూల పోచారం సమీపంలో డంపులుగా నిల్వ చేస్తున్నారు.దీనిపై మైనింగ్ శాఖ, రెవిన్యూ , ఇరిగేషన్ శాఖ లో అధికారులు పట్టించుకోవాల్సి ఉన్నా వారు పట్టించుకోక పోవడంలో ఆంతర్యం ఏమిటని,వారి కనుసన్నల్లోనే ఈ తంతు




జరుగుతుందా అనే అనుమానాలు,పలువురు ఆరోపణలు పెద్ద ఎత్తున వినపిస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు అక్రమ మట్టితోలకాలపై,మట్టి డంపుల నిల్వలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ యువజన నేత జన్మదిన వేడుకలు



**రఘునాథపల్లి, జూన్ 18 ( ప్రజాజ్యోతి)**
రఘునాథపల్లి మండలంలోని కోడూరు గ్రామ బిఆర్ఎస్ యువజన నాయకులు కందాల రాజు గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా బిఆర్ఎస్ యువజన కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రాజు గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో రాజు గౌడ్ ప్రజా సేవలో మరిన్ని పదవులు పొందాలని వారు ఆక్షించారు. ఈ కార్యక్రమంలో కోడూరు గ్రామ మాజీ సర్పంచ్ మడకంటి కర్ణాకర్, దుబ్బాక అజిత్ కుమార్ గౌడ్, కాందాల సతీష్ గౌడ్, మహమ్మద్, పంగ నాగరాజు మస్తాన్ పాషా, నవీన్, అడ్డు, దాసరి నాగరాజు, అనిల్, అజయ్, ఉమేందర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలకు

# ఎంపికైన 6 విద్యార్థులు

**క్రీడా పాఠశాలల్లో ఎంపిక కోసం విద్యార్థులకు శారీరక పరీక్షలు.**

**ఎంఈఓ శ్రీనివాస్**

**రాయపర్తి జూన్ 18 ప్రజా జ్యోతి**
రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు క్రీడా పాఠశాలతో ప్రవేశాల కొరకు శారీరక పరీక్షలను నిర్వహించి మండల క్రీడలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గారే హర్షిత, ఐత ఇస్సాక్పాలు, గారే హర్షిత్, కొంగ అర్చన, పంకు మాధురి, గారే అశ్విక 6 గురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది .పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం స్వాతి, శ్రీదేవి, లక్ష్మి మురళి,వివేక్, నరేష్,రాజేంద్రప్రసాద్ లు పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలన

**-జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో.**



**బయ్యారం,,జూన్ 18. ప్రజా జ్యోతి**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో బుధవారం మండలంలోని బయ్యారం ,కొత్తపేట గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళ మార్కింగ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదవారి ఇంటి నిర్మాణం కోసం ఏర్పాటుచేసిన ఈ పథకం జిల్లాలో క్షేత్రస్థాయిలో పనులు వేగంగా పురోగతిలో ఉన్నాయని, ప్రత్యేక అధికారులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ ఉన్నారని, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చుటకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉంటూ పనులు నిర్వహించాలని ఆదేశించారు.సంబంధిత అధికారులు ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలకు అవగాహన కల్పిస్తూ పనులు వేగవంతంగా అయ్యేటట్లు చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో విజయలక్ష్మి,పంచాయతీ సెక్రటరీలు,వెలుగు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దారులను కలిసిశుభాకాంక్షలు తెలిపిన ఎన్ ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా మండల కమిటీ నాయకులు

**చెన్నారావుపేట జూన్ 18 (ప్రజా జ్యోతి)**



నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా మండల కమిటీ నాయకులు కలిసి బొకే అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సంగే0 రమేష్ యాదగిరి లుమాట్లాడు తూ ప్రజా సమస్యలపై ప్రత్యేక 0చొరవ తీసుకొని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా చూడాలని తాసిల్దార్ ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి నర్మేట యాదగిరి మండల అధ్యక్షురాలు గంగిడి కవిత మండల ప్రధాన కార్యదర్శి జక్కు వెంకన్న మండల కార్యదర్శి బండి పద్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ నుంచి ప్రభుత్వ బడికి బడిబాట...!

**దేవరుప్పుల జూన్ 18, (ప్రజాజ్యోతి):**
అభివృద్ధి చెందిన వసతులు, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, నాణ్యమైన బోధనతో మెరుగైన ప్రభుత్వ విద్య వైపు ప్రజల నడక మొదలైంది. దేవరుప్పుల మండలం మాదాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు స్థానిక ప్రైవేట్ పాఠశాలల నుండి సుమారు 20 మంది విద్యార్థులు బుధవారం ప్రభుత్వ పాఠశాలలో చేరడం విశేషం. ఇంకో 10 రోజుల లోపు మరో 50 మందికి పైగా పిల్లలు ప్రైమరీ స్కూల్ కు చేరుతారని గ్రామస్తులతో పాటు ఉపాధ్యాయులు అంచనా వేస్తున్నారు. కాగా అన్ని వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు నల్ల లలిత అన్నారు. విద్యారంగంలో ప్రభుత్వ విశ్వసనీయత పెరిగిందనడానికి ఇదే సంకేతమన్నారు. తల్లిదండ్రుల అభినందనలు పొందిన ఈ చర్య, పాఠశాల అభివృద్ధికి మరింత ఊతమిస్తోందని తెలిపారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులలో వర్రె సతీష్, చిలుకాని మహేష్, శీల సంపత్, కొంగరి లింగస్వామి, లకావత్ వినోద్, గుగులోత్ బిచ్చా, భూక్య మల్లేష్, భూక్య రమేష్, భూక్యా నవీన్, కావటి యాకన్న, యాద సంపత్, పందేనబోయిన శ్రీను, భూక్య



శ్రీను, పన్నీరు కుమారస్వామి, లకావత్ యాకు, లకావత్ శంకర్, లకావత్ శ్రీను యాద సంపత్, పేరపు నరేష్ తదితరులున్నారు. కాగా పాఠశాల సిబ్బంది విద్యార్థులకు ఘన స్వాగతం పలికి పాఠశాలలోని చేర్పించుకున్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యాధులకే ప్రభుత్వం ఉద్యోగాలలో కానీ, మంచి కాలేజీ సీట్ లలో గాని అవకాశం ఉంటుది అని ఉపాధ్యాయులు సుర్జిత్, జీవన్ అన్నారు. అంగన్వాడి సిబ్బంది విజయ, రజిత తదితరులున్నారు.

## ఓట్ల టైం కి దళిత బంధు ఇస్తామని

# దళితులని మోసం చేసిన ఘనత కేసీఆర్కే దక్కుతుంది

### గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సోషల్ మీడియా మండల కన్వీనర్ పులిశెరు రాజేందర్

**చెన్నారావుపేట జూన్18( ప్రజా జ్యోతి)**
చెన్నారావుపేట మండలం అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా ప్రజలను మభ్య పెట్టి ఓట్లు రాబట్టలని దళిత కుటుంబాలకు దళిత బంధు ఇస్తామని చెప్పి మోసం చేసిన చరిత్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ది అని సోషల్ మీడియా మండల కన్వీనర్ అక్కల్ చెడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు..మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్నీ రోజులు తెలంగాణ ప్రజలను మోసం చేసి మభ్య పెట్టి ఓట్లు దండుకున్నారని కేవలం ఎన్నికలు ఉన్నప్పుడే ప్రజలు గుర్తుకు వచ్చే వారని మునుగోడు హుజురాబాద్ ఉప ఎన్నికల్లో గెలవాలని మద్యం పారించారని అప్పటిప్పుడు అభివృద్ధి పనులు చేసారని గుర్తు చేసారు..మా నాయకుడు ఇచ్చిన మాట కోసం పరితపించి రాష్ట్రంలో బడ్జెట్ ప్రతికూల పరిస్థితి ఉన్నా కూడా వాన కాలా పెట్టిబడి కోసం రైతులు ఇబ్బంది పడకూడదని రైతు భరోసా వేస్తే బి ఆర్ ఎస్ నాయకులకు కడుపు మండుతోందని అన్నారు..రైతులకు పిండి బస్తాలు బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేసిన చరిత్ర కేసీఆర్ ది అయితే నేడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉండాలనే సంకల్పంతో నేడు రైతుబరోసా మొన్న క్వింటాకు 500 రూపాయల బోనస్ 3



నెలలకి సరిపోయే సన్న బియ్యం ఇస్తూ పేద ప్రజలకు అండగా ఉన్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ..రైతులకు అండగా ఉన్న రెవంత్ రెడ్డి ప్రజా పాలన్ ప్రభుత్వాన్ని నిందించడం తగదని స్థానిక ఎన్నికల్లో మరొక సారి బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ కుడా రానివ్వరని పులిశెరు రాజేందర్ హెచ్చరించారు..అదే విధంగా తెలంగాణ లో ఇందిరమ్మ రాజ్యం రావాలని కలలు కన్న ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం నర్సంపేట నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తూ ఇందిరమ్మ ఇల్లు ఇప్పటికే 3500 ఇల్లు కేటాయించారని మరొక 3000 పై చిలుకు ఇళ్లను మంజురి ఇవ్వడానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు..డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి ఇస్తామని మాయ మాటలు చెప్పి ఏ ఒక్క గ్రామంలో అయిన 10 ఏళ్ళ పాలనలో ఒక్క ఇల్లు అయిన కట్టించి ఇచ్చారా అని ప్రశ్నించారు..ప్రజా పాలనలోనే 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ధేనని రాజేందర్ అన్నారు..ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిన హీన చరిత్ర బి ఆర్ ఎస్ పార్టీ దని ఉద్యమ పార్టీ గా ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో త్రొక్కిన చరిత్ర మీది కాదా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు..

## బోనాల కోలాటం, మహిళా కోలాటం శిక్షణ ముగింపు ఉత్సవాలు

**రఘునాథపల్లి, జూన్ 18 ( ప్రజాజ్యోతి)**
రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామంలో బోనాల కోలాటం మహిళా కోలాటం శిక్షణ ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. కానుకుంట్ల అనిత అండ్ టీం అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వం భాషా సా%శీ%స్కృతిక శాఖ వారి సౌజన్యంతో త్రివేణి మహిళా కోలాట కళాకారుల సంఘం వారి ఆధ్వర్యంలో బోనాల కోలాటం మహిళా కోలాటం శిక్షణ ముగింపు ఉత్సవాలు రఘునాథపల్లి మండలంలో నిడిగొండ గ్రామంలో రైతువేదిక నందు దాదాపు 350 మంది మహిళా కోలాటం పాల్గొన్నారు ముఖ్యఅతిదులు జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మను.మారుజోడు రాంబాబు,లింగాల జగదీశ్ రెడ్డి, లింగాజీ, బోనాస్ క్రాంతి కుమార్, గంగిడి లక్ష్మారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎండిఅబ్బాస్, గ్రామ మాజీ సర్పంచ్ బిర్రు లక్ష్మి నరసింహ తదితరులు



పాల్గొన్నారు. మారిజోడు రాంబాబు మాట్లాడుతూ కళాకారులకు అండదండగా ఉంటున్నటువంటి తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , మరియు ఇంతటి గొప్ప కార్యక్రమానికి అవకాశం ఇచ్చినటువంటి తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ శ్రీ మామిడి హరికృష్ణ మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి కళాకారునికి అండదండగా ఉంటానని తెలంగాణ ప్రభుత్వం చే అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు ఊర సంపత్.జిల్లా ప్రధాన కార్యదర్శి జీడికంటి శ్రీనివాస్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఎండి షహనాభి జిల్లా నాయకులు కాసర్ల రమేష్ శంకర్ రాజు కోలాట మాస్టర్, జిల్లా నాయకులు ఊర శివ, రఘునాథపల్లి మండల అధ్యక్షులు మారెపాక కుమారస్వామి. అండాలు యాదలక్ష్మి, స్వర్ణ, రేణుక, రజిత, కవిత, మంజుల, అనిత, సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాలో డ్రగ్ అధికారులు

# ఎక్కడ, అసలు ఉన్నారా?

**-మెడికల్ షాప్ లలో నకిలీ మందులు అరికట్టాలి**

**-శాంపిల్ మందులు డబ్బులకు అమ్ముకుంటున్న మెడికల్ షాప్ ల పరిమీషన్ వెంటనే రద్దు చేయాలి**

**-గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్ ) మండల అధ్యక్షులు గుండ వెంకటయ్య**



**రఘునాథపల్లి, జూన్ 18 ( ప్రజాజ్యోతి)**
రఘునాథపల్లి మండలంలోని కిలా షాపురం, మేకలగట్టు, రామర్యాని బంగ్లా. గ్రామాలలో ఐదో రోజున గొర్రెల మేకల పెంపకందారుల సంఘం( జి ఎం పి ఎస్ ) మండల కమీటి ఆధ్వర్యంలో గొర్రెల మేకల పెంపకం దారుల సహకార సోసైటీ ఎన్నికలు నిర్వహించాలని సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల గౌరవ అధ్యక్షులు (సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డైరెక్టర్) కావటి యాదగిరి,మండల అధ్యక్షులు గుండా వెంకటయ్య, గద్ద రాజులు పాల్గొని మాట్లాడుతు మండలంలోని అనేక గ్రామాలలో గొర్రెల మేకలకు డాక్టర్స్ రసీనా మందులు మెడికల్ షాప్ లలో నకిలీ మందులు. కొత్త శాంపుల్ మందులు ఏరులైపోతున్న జనగామ జిల్లాలో డ్రగ్ అధికారులు ఎక్కడ ఉంటున్నారో, ఏమీ చేస్తారో అసలు డ్రగ్స్ అధికారులు జనగామ జిల్లాలో ఉన్నారా అనికూడా ఎవరికీ తెలియదు వారు ఎప్పుడు కూడ ఎక్కడ తనిఖీలు చేసీన దాకాలు లేవు? ఎక్కడ గ్రామాలలో చూసిన శాంపీల్ మందులు మెడికల్ షాప్ వారు గొర్రెల పెంపక%శీ%దారులకు అమ్ముకుంటున్నారు వెంటనే జిల్లాలో ఉన్న అన్ని పశువుల మెడికల్ షాప్ లలో తనిఖీలు చేపట్టాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఐనా ప్రభుత్వం ద్వారా గొర్రెలకు. మేకలకు, పాడిపశువులకు సరిపోను మందులు అందించి ఆదుకోవాలని కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో బక్క యాదగిరి, బక్క సాంబరాజు, పుట్టపాక సమయ్య, కడారి యాదగిరి, ఉడుత వేణుగోపాల్, ఉడుత సురేష్, దాసరి రవి, చీమల రవి,పాల్గొన్నారు

## తప్పు చేసిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి

### బిజెపి నేత ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**వరంగల్ సిటీ, జూన్18(ప్రజాజ్యోతి):**
ఎలాంటి అధికారిక పదవి లేకున్నా మంత్రి కొండా సురేఖ భర్త అయిన కొండా మురళీధర్ రావుకు వరంగల్ ఏసీపీతో సహా పోలీసులు రక్షణ వలయంగా సేవలు అందించడాన్ని బిజెపి రాష్ట్ర పార్టీ కమిటీ సభ్యుడు, వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు తీవ్రంగా ఖండించారు. బుధవారం ఇందుకు సంబంధించి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల మురళీధర్ రావు వరంగల్ నగరంలో పలు అధికారిక కార్యక్రమాలతో పాటు వివాహ విందులు, వినోదాలకు వెళ్ళినప్పుడు వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ తో పాటు మిల్స్ కాలనీ, ఇంతేజార్ గంజ్, మట్టేవాడ సీఐ లతో పాటు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఎస్కార్ట్ గా వెళ్లడాన్ని తప్పుపట్టారు. పోలీసుల పొరపాటును గుర్తించి వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ ఏసీపీ నందిరాం నాయక్ తో పాటు పోలీసులకు షోకాజ్ నోటీస్ ఇవ్వడాన్ని స్వాగతించారు. షోకాజ్ నోటీస్ తో సరిపుచ్చకుండా తప్పు చేసిన వారిని విధుల నుంచి తప్పించాలని, ఏసీపీ నందిరాం నాయక్ తో పాటు బాధ్యులందరినీ తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ పార్టీ పక్షాన ఆందోళన చేపడతామని పేర్కొన్నారు.

# గ్రామాలకు నూతన కమిటీల ఏర్పాటు



భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 18 (ప్రజాజ్యోతి)
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్ర%శీ%లో మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు మండల ఇన్చార్జి అంబల చంద్రమౌళి సూచనలతో మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో మండలంలో రెండు గ్రామాలకు నూతన గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు.ఎడపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా చేకుర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గా చేకుర్తి రాజ లింగయ్య, మరియు సూరారం గ్రామ శాఖ అధ్యక్షులుగా ఆయిల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి మండపల్లి విష్ణు లను నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ అన్నారు.మందకృష్ణ మాదిగ ఆదేశాలతో జులై 7న ఊరు ఊరులో దండోరా జెండా ఎగురవేసి సంబరాలు చేసుకోవాలని సామాజిక న్యాయం సాధించిన మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని కూడా జరుపుకోవాలని ఏబిసిడి వర్గీకరణ సాధించి పద్మశ్రీ అవార్డు తీసుకున్న మందకృష్ణ మాదిగని బెల్లంపల్లి సురేష్ మాదిగ కొనియాడారు. ఈ గ్రామాల ఎన్నిక కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆయిల సమ్మ య్య, తుడిచెర్ల దుర్గయ్య, జిల్లెల్ల నాగరాజు, చింతకుంట్ల రాము, చింతకుంట సదానందం, చేకుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణం చేపట్టాలని ముష్మి తండా ప్రజలు వంతెన వద్ద నిరసన



కొత్తగూడ జూన్ 18 ప్రజాజ్యోతి
కొత్తగూడ మండలం ముష్మి గ్రామంలో బిల్లులు రావడం లేదని వంతెన నిర్మించకుండా మధ్యలో పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్ వర్ష కాలం సమీపిస్తున్నందున పంట చేనులకు అటువైపు వెళ్లే రైతులకు వంతెన వద్ద తాత్కాలికంగా రోడ్డు వేయాల్సిన అవసరం ఉంది సంబంధిత డిపార్ట్మెంట్ ఎఇ కి చెప్పిన పట్టించుకోనందున బైపాస్ రోడ్డు వేయలేదు రోడ్డు వేయకుండా కాలయాపన చేస్తున్నారని ప్రజలు ఆరోపించారు. వివరాల్లోకి వెళితే కొత్తగూడ మండలం లోని ముష్మి గ్రామం నుండి దుర్గారాం వెళ్లే మార్గం లో ఐటిడిఏ నిధులతో మంజూరు అయినా వంతెన పనులు టెండర్ ద్వారా దక్కించుకున్న గుత్తేదారు వంతెన పిల్లర్లు పోసి బిల్లులు రావడం లేదని పనులు నిలిపివేశాడు. వర్ష కాలం సమీపిస్తున్నందున ప్రజలు పంట చెన్లకు వెళ్లే క్రమంలో ఇబ్బందులు పడతారని గ్రామస్థులు మొర పెట్టుకున్న సంబంధిత కాంట్రాక్టర్ దాటేస్తున్నారని సంబంధిత ఏ.ఈ దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదు అన్నారు. వంతెన నిర్మాణం చేసేటప్పుడు కనీసం రోడ్ డైవర్షన్ ఇవ్వకుండా వంతెన నిర్మాణము పనులు చేస్తున్నట్లు తెలిపారు. రోడ్డు డైవర్షన్ చేసి..వెంటనే వంతెన నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజలు కోరారు. లేని యడల మండల కేంద్రం లో ధర్నా కు దిగుతామని హేచ్చరించారు.

## నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**బల్దియా కమిషనర్ చాహత్ బా జ్ పాయ్**

**ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష**



వరంగల్ సిటీ,జూన్ 18(ప్రజాజ్యోతి):
నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై ఏర్పాటు చేసిన సమావేశంలో కమీషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నగర పరిధిలోని 66 డివిజన్ లలో చేపట్టబడి కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులతో పాటు స్మార్ట్ సిటీ పనుల పురోగతిని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తి చేసిన స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు అట్టి పనులకు కేటాయించిన నిధులు పనులకు జరిపిన చెల్లింపులు మిగతా పనుల కొనసాగింపు తదితర వివరాలను స్మార్ట్ సిటీ పిఎంసి ని అడిగి తెలుసుకున్నారు. 66 డివిజన్ల వ్యాప్తంగా ఒక్కో ఏఈ కి కేటాయించిన డివిజన్లు, డిఈ ల పర్యవేక్షణలో పనిచేస్తున్న ఏఈల సంఖ్య ఎంత, గరిష్ఠంగా ఒక ఏఈ కి ఎన్ని డివిజన్లు కేటాయించారు, తదితర వివరాలతో పాటు ప్రస్తుతం ఒక్కో ఈఈ కి కేటాయించిన అభివృద్ధి పనుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రిక్, క్వాలిటీ కంట్రోల్ విభాగాల పనితీరు వారి జాబ్ చాట్ ను కమిషనర్ అడిగి తెలుసుకుని పనుల నాణ్యతను ఏ విధంగా నిర్ధారిస్తారో తాను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఈ శ్రీనివాస్, ఈఈ లు రవికుమార్, సంతోష్ బాబు, మధులత తో పాటు స్మార్ట్ సిటీ పిఎంసి ఆనంద్ ఒలేటి, డిఈ లు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి చిత్రాపటాలకు క్షీరాభిషేకం



జనగామ (కొడకండ్ల) జూన్ 18 (ప్రజాజ్యోతి) :
రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలలో నగదు జమ చేసిన సందర్భంగా బుధవారం కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు మండల కేంద్రంలోని బస్టాండు చౌరస్తాలో పార్టీ కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు మసురం రవీందర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం మసురం రవీందర్ మాట్లాడుతూ రైతు భరోసా పథకం కింద, 9 వేల కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు తెలిపారు, 70,11,984, రైతన్నలకు రైతు భరోసా ఒక వరం లాంటిదని పెట్టుబడి సాయం కింద ఎకరాకు 6000 రూపాయలు చొప్పున, రెండు విడతలుగా సంవత్సరానికి 12 వేల రూపాయిలు, ప్రభుత్వం అందిస్తుందన్నారు, ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు,ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల ఇంచార్జి మంగు పెల్లి రామచంద్రయ్య, కొడకండ్ల మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్, మాజీ ఎంపీటీసీ అందే యాక య్య, ముఖ్య నాయకులు కీసర సునీల్ రెడ్డి, ఎఎంసి డైరెక్టర్ దేశగాని నాగరాజు, వనం మోహన్, దూదిమేట్ల యాకేష్, గఫూర్, దేశగాని కుమారస్వామి,ఎన్నం శ్రీనివాస్, శ్రీకాంత్, శివరాములు పాల్గొన్నారు.

## శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థాన ధర్మకర్తల కమిటీ ఎన్నిక



వరంగల్ సిటీ, జూన్18(ప్రజాజ్యోతి):
వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల ప్రాచీన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల కమిటీను ఇటీవల ఎన్నుకున్నారు. బుధవారం ఆలయంలో నూతన సభ్యులతో ఘనంగా ప్రమాణ స్వీకారం నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ మరియు అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు సహకారంతో ఇటీవల రామాలయం నూతన కమిటీని ఏర్పాటుచేశారు. ధర్మకర్తలుగా ఆవునూరి కుమారస్వామి(గడ్డం), విలాసాగరం శ్రీనివాస్, బొల్లపల్లి సరిత, సోమ అనిల్, వద్దిరాజు శ్రీనివాసరావు లను ఎన్నుకున్నారు. ఎండోమెంట్ అధికారి అనిల్ నూతన సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వెంకట్రావు, ఆలయ స్థలదాత వద్దిరాజు శ్యాంసుందర్రావు మరియు వారసులు, చైర్మన్ పులిగిల్ల వెంకట రమణ శాస్త్రి, పూజారి శ్రీధరా చారీ, స్థానిక డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, పిఏసిఎస్ చైర్మన్ కేడల జనార్దన్, మంథని సునీత, మాజీ కమిటీ సభ్యులు వలుపదాసు కృష్ణ, కాంగ్రెస్ నాయకులు కేడల మల్లేశం, కర్ర కుమార్, పోశాల మల్లికార్జున్, బత్తిని వీర భద్రయ్య, విలాసాగరం శ్రీనివాస్,(పెద్ద), జినుక రమేష్, పాలకుర్తి సుమన్, రవి, అనిల్, శ్రీరామ భజన మండలి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులు బాధ్యతగా ఉండాలి: మండల విద్యాధికారి రవీందర్ రెడ్డి

**మహాముత్తారం,జూన్ 18. ప్రజాజ్యోతి**

మండలంలోని ఆల్ మేనేజ్మెంట్ ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి అధ్యక్షతన మానవ వనరుల కేంద్రంలో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు బాధ్యతగా ఉండాలని సమయపాలన పాటించాలని సూచించారు.అన్ని రకాల రికార్డ్స్ మెయింటైన్ చేయాలని పాఠశాలలో మంచి పరిశుభ్రతమైన వాతావరణ%శీ% పిల్లలకు కల్పించాలని తెలిపారు.ఆతరువాత అకాడమిక్ క్యాలెండర్ గురించి వివరిస్తూ ప్రతి నెలలో ఏ యాక్టివిటీస్ చేయాలో వివరించారు. పాఠశాలకు ఏమైనా సమస్య ఉంటే తప్పకుండా నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మహాముత్తారం మండలంలో సుమారు 250 కొత్త విద్యార్థులు ప్రభుత్వ స్కూల్లో చేరడం జరిగిందని తెలిపారు.ఇది మీ అందరి వలనే సాధ్యమైందని ప్రధానోపాధ్యాయులను మెచ్చుకున్నారు ఇంకా మహా ముత్తారం మండలంలో బడిబాట కార్యక్రమం ఈనెల చివరి వరకు కొనసాగించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు మండలంలోని ఆల్ మేనేజ్మెంట్ ప్రధానోపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.



# మద్యం తాగి వాహనం నడిపిన పలువురికి జైలు శిక్ష, జరిమానా

**వరంగల్ సిటీ,జూన్ 18(ప్రజాజ్యోతి):**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన పలువురికి న్యాయమూర్తి జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సిఐ కె రామకృష్ణ తెలిపారు. వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్, ట్రాఫిక్ ఎసిపి సత్యనారాయణ పర్యవేక్షణలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 22 మంది వ్యక్తులను మేజిస్ట్రేట్ అబ్బోజు వేంకటేశం ఎదుట హాజరు పరచగా అందులో కాశిబుగ్గకు చెందిన తుమ్మ సుమన్(42), కుమ్మరి గూడెం కు చెందిన దేవర మల్లయ్య(38) లకు 3రోజుల జైలుశిక్ష, కడారి గూడెం కు చెందినకంజర్ల రాజేష్(33) 2రోజుల జైలు శిక్ష పడగా హుజురాబాద్ సబ్ జైలు కు పంపి, మిగత 19 మంది వ్యక్తులకు రూ.33,000 ల జరిమానా విధించారు. మరియు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన ఒక వ్యక్తిని కోర్టులో హాజరు పర్చగా వారికి రూ. 500ల జరిమానా ను విధించినట్లు ట్రాఫిక్ సిఐ కె రామకృష్ణ తెలిపారు.



# సర్వేయర్లు పూర్తి స్థాయిలో శిక్షణ పొంది లైసెన్సుడ్ సర్వేయర్లుగా రాణించాలి

**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 18 (ప్రజాజ్యోతి) :**

సర్వేయర్లు పూర్తి స్థాయిలో శిక్షణ పొంది లైసెన్సుడ్ సర్వేయర్లుగా రాణించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం జనగామ మండలం యశ్వంతపురం గ్రామంలోని క్రీస్తు జ్యోతి (సిబిఐటీ) ఇంజనీరింగ్ కళాశాలలో మే 26 నుండి ఈనెల 26 వరకు 50 రోజుల పాటు నిర్వహిస్తున్న లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ శిబిరాన్ని డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఏడి సర్వే అండ్ ల్యాండ్ కార్డ్స్ మన్యంకొండ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేయర్లు రాణించాలంటే పూర్తిస్థాయిలో శిక్షణ వినియోగించు కుంటేనే సాధ్యమవుతుందన్నారు. సర్వేయర్ల కొరత ఉందని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకున్న వారు తప్పనిసరిగా రాణిస్తారని కలెక్టర్ తెలియజేశారు. ప్రభుత్వంలోనే రెవెన్యూ శాఖలో ఎల్ఆర్ఎస్ మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ జియోగ్రఫీ సర్వీసెస్ జిఎస్ మ్యాపింగ్ వాటిలలో సర్వేయర్ల ఆవశ్యకత ఉన్నందున భవిష్యత్తు ఉజ్వలంగా కొనసాగుతుందన్నారు. ప్రైవేట్ పరంగా కూడా సర్వేయర్లకు మంచి అవకాశాలు వస్తాయన్నారు. థియరీ అనంతరం కళాశాల పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో సర్వేయర్స్ కు ప్రాక్టికల్స్ నిర్వహించడంతో కలెక్టర్ స్వయంగా ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్న ప్రదేశాన్ని సందర్శించి సర్వే ను ప్రత్యక్షంగా పరిశీలించారు. కలెక్టర్ వెంట డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, సర్వే ఏడి మన్యంకొండ శాఖ సిబ్బంది సర్వేయర్లుగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వస్త్ర వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 18**

గణపురం మండల కేంద్రం లో బండి రాణి గోపి(హోంగార్డ్) ల ఏకైక పుత్రిక సహస్ర నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమం లో చిన్నారి ని ఆశీర్వదించిన భూపాలపల్లి ఏం ఎల్ ఏ గండ్ర సత్యనారాయణ రావు గారు వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ మాజీ జెడ్పిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ మాజీ సర్పంచులు దూడపాక శంకర్ ఓద్దుల అశోక్ రెడ్డి చోటే మియా చందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# బాధిత కుటుంబాలకు పరామర్శ

## బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే రూ.5లక్షలు ఇప్పిస్తా

## బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 18 (ప్రజాజ్యోతి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలంలోని అంబట్‌పల్లి గ్రామానికి చెందిన పట్టి మధుసూదన్, పట్టి శివమనోజ్, తోగరి రక్షిత్, కర్నాల సాగర్ లు గోదావరి లో స్నానానికి వెళ్లి ప్రమాద శాత్తు గల్లంతై మృతి చెందగా బుధవారం రోజు టిఆర్ఎస్ పార్టీ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ వారి దశ దిన కర్మలో పాల్గొని వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగానే ఆరుగురు యువకులు గోదావరి లో ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఒకవైపు బరాజ్‌లో యువకుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టితే హైదరాబాద్‌లో అందాల పోటీల్లో మంథని ఎమ్మెల్యే పాల్గొన్నారని ఆయన వివరించారు. రెండు రోజుల తర్వాత యువకుల ఇండ్లకు వచ్చి పరామర్శించి లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇప్పిస్తామని చెప్పి వెళ్లాడని, కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందలేదన్నారు. మృతుల కుటుంబాల అవసరాలకు కనీసం రెవెన్యూ అధికారులు సైతం స్పందించలేదని, అక్కడ షామీయానాలు , నీళ్లు కూడా ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మంథని ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాడనే విషయం అర్థం అవుతోందన్నారు. ప్రభుత్వం అందించే లక్ష ఎక్స్‌గ్రేషియాను మృతుల కుటుంబాలు తిరస్కరించాలని, మూడేండ్లలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో వస్తుందని, వెంటనే ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున సాయం అందిస్తామని, ప్రభుత్వం నుంచి రాకపోతే సొంతంగా అందిస్తానని హామీ ఇచ్చారు.

# నేడే స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్



**మహాముత్తారం,జూన్ 18. ప్రజాజ్యోతి**

మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ నందు ఎంపికలు నేడు మహా ముత్తారం ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నామని మండల విద్యాధికారి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక కన్వీనర్ మందల రవీందర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న హకీంపేట కరీంనగర్ ఆదిలాబాద్ క్రీడా పాఠశాలలో మహా ముత్తారం మండలంలో ఉన్న బాల బాలికలు క్రీడా పాఠశాలలలో 4వ తరగతి అడ్మిషన్ కొరకు 1-09-2016 నుండి 31-08-2017 మధ్యలో జన్మించిన బాలబాలికలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న క్రీడా పాఠశాలలు అడ్మిషన్ కొరకు మహాముత్తారం ఉన్నత పాఠశాలలో నేడు ఉదయం 9:30 కు గంటలకు ఎంపికలు జరుగుతాయని తెలిపారు.ఈ క్రీడలో రాణించాలనుకునే వారికి ఒక సువర్ణ అవకాశంగా తీసుకోవాలని అన్నారు. ఈ క్రీడా పాఠశాలలో అడ్మిషన్లు ఎంపికలలో షటిల్ రన్ మెడిసిన్ బాల్ వర్టికల్ జంప్ 800 మీటర్స్ పరుగు ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ స్టాండింగ్ బ్రాడ్ జంపు ఎత్తు మరియు బరువు విభాగాలలో పరీక్షలు నిర్వహించి ఎంపికలు చేస్తామన్నారు మండల స్థాయి క్రీడా పాఠశాలల ఎంపిక కోఆర్డినేటర్ ఫిజికల్ డైరెక్టర్ కొంకరా జ్యోతి మాట్లాడుతూ ఎంపికలో పాల్గొనే విద్యార్థులందరూ జనన ధ్రువీకరణ పత్రాలు స్టడీ సర్టిఫికెట్లు తీసుకురావాలన్నారు వివరాల కొరకు 8499077089 నెంబర్ లో సంప్రదించాలన్నారు.

# సరైన సమయంలోనే వరి నార్లు పోసుకోవాలి

- ఆయకట్టు రైతులు సకాలంలో నాట్లు వేయాలి - నీటిని పొదుపుగా వాడుకోవాలి

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు - గణప సముద్రం సరస్సు నుండి ఖరీఫ్ పంటకు నీటి విడుదల



**గణపురం ప్రజా జ్యోతి జూన్18**

గణప సముద్రం సరస్సు ఆయకట్టు రైతులు సరైన సమయంలోనే వరి నార్లు పోసుకోవాలని సకాలంలో నాట్లు వేసుకోవాలని నీటిని పుదుపుగా వాడుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం గణప సముద్రం సరస్సు నుండి ఖరీఫ్ పంటకు ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ లతో కలిసి నీటిని విడుదల చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల పొలాలకు నీరు వెళ్లేందుకు కాలువల్లో సిల్ట్ తీయించామని.రైతులు ముందస్తుగా వరి నాళ్లు పోసుకొని వరి పంటలను వేసుకోవాలని సూచించారు. అలాగే రైతులు భూసారం పెరిగేందుకు పచ్చిరొట్ట ఎరువులను వినియోగించుకోవాలని అనవసరంగా యూరియా అధిక మొత్తంలో వాడకూడదని అవసరాన్ని బట్టి మాత్రమే వాడాలని పశువుల ఎరువు వినియోగించాలని సూచించారునీటిని ముందస్తుగా విడుదల చేయడంతో గణపురం రైతులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఐబి ఏఈ సమ్మారావ్ భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా నాయకులు దూడపాక శంకర్ గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, ఎండి చోటే మియా కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు అండగా బీజేపీ ప్రభుత్వం

## - జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



**వరంగల్ సిటీ, జూన్ 18(ప్రజాజ్యోతి):**

వరంగల్ తూర్పు నియోజకవర్గం 27వ డివిజన్ లోని లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ వద్ద శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో బుధవారం రచ్చ బండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొని వికసిత్ భారత్ యొక్క అమృతకాలం 11 సంవత్సరాల సేవ, సుపరిపాలన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బడుగు బలహీనవర్గాలకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం అక్కడి ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకొని వారి అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని వారికి భరోసా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా వీధి వ్యాపారులకు మోదీ ప్రభుత్వం రాష్టంలోని 3.48లక్షల వీధి వ్యాపారులకు 75శాతం మహిళలకు, 57శాతం ఓబీసీ, 16శాతం ఎస్సీ, ఎస్టీలకు పీఎం స్వనిది ద్వారా ఒక్కొక్కరికి రుణ సదుపాయం కల్పించిందని తెలిపారు. అనంతరం వీధి వ్యాపారులకు మోదీ ప్రభుత్వం రాష్టంలోని 3.48లక్షల వీధి వ్యాపారులకు 75శాతం మహిళలకు, 57శాతం ఓబీసీ, 16శాతం ఎస్సీ, ఎస్టీలకు పీఎం స్వనిది ద్వారా ఒక్కొక్కరికి రుణ సదుపాయం కల్పించిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, మండల ప్రధాన కార్యదర్శి సూర శ్రీనివాస్, వైట్ల గణేష్, కన్వీనర్ కో కన్వీనర్ జోగు మధు, శివ బోడకుంట్ల, మండల బిజెపి నాయకులు సుంచూ కేశవ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, మార్తా ఉష, బండి సుజాత, సురేందర్, గొల్లెన సతీష్, లింగం అశ్విన్, బొల్లం శివ స్వామి, రామ నాగరాజు, కాత్యాయని, బండి నగేష్, బొంత సంతోష్, యాటా కార్తికేయ, , మార్గం జనార్దన్, మహమ్మద్ సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి ద్వారా భూ సమస్యలకు తక్షణ పరిష్కారం

## హనుమకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్



హసన్ పర్తి, జూన్-18(ప్రజాజ్యోతి):

భూ సమస్యల సత్వర పరిష్కారం కొరకు ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను ప్రజల వద్దకు తీసుకవచ్చిందని హన్మకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్ అన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా హసన్ పర్తి మండల కేంద్రలోని రైతు వేదికలో బుధవారం ఏర్పాటు చేసిన సదస్సులో ఆర్డిఓ పాల్గొని మాట్లాడుతూ మానవీయ కోణంలో భూ సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా రెవెన్యూ శాఖ ఉటుందని తెలిపారు. రెవెన్యూ సేవలను గ్రామ స్థాయిలో అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చల్లా ప్రసాద్, డిప్యూటీ తాహసీల్దార్ రహీం, మండల రెవెన్యూ అధికారులు ఫాజిల్, కుమార స్వామి, రాజేంద్రప్రసాద్,కాంగ్రెస్ నాయకులు కనపర్తి కిరణ్, ఎల్ఐసి వెంకన్న,బల్సుకూరి శ్రీనివాస్,వీసం సురేందర్ రెడ్డి,ఆరెల్లి వెంకటస్వామి, జన్ను రవీందర్, గొర్రె కిరణ్, తాళ్ల మధు, చిర్ర తిరుపతి, రైతులు నన్నం శెట్టి స్వామి, మారేపల్లి రామచంద్రారెడ్డి, పర్ష సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ మనవరాలు నూతన వస్త్ర పుష్పలంకరణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 18**

గణపురం మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ వద్లకొండ నారాయణ గౌడ్ మనమరాలు నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమం లో పాల్గొని చిన్నారి ని ఆశీర్వదించిన గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారు వారి వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# వెలుగు ప్రాజెక్ట్ సిల్వర్ జూబ్లీ వేడుకలు



**గణపురం ప్రజా జ్యోతి జూన్ 18**

గణపురం మండల కేంద్రంలో వెలుగు ప్రాజెక్టు ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి ఐన సందర్బంగా స్వర్ణభారతి మండల సమాఖ్య వ్యవస్థాపక పాలక వర్గం అధ్యక్షులు చెలమల్ల సంధ్యారాణి కార్యదర్శి ఎండీ రజియా కోశాధికారి సంపెల్లి సరస్వతి గారలను శాలువ షీల్డ్ తో సన్మానం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో డిఆర్డి ఓ బాలకృష్ణ డీపీఎం సోమయ్య సీసీలు ఇమామ్ బాబా మండలంలోని అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఎంపికైన విద్యార్థులు



**గణపురం ప్రజా జ్యోతి జూన్18**

తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న మండల స్థాయి ఎంపిక పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించినట్లు మండల విద్యాధికారి ఊరుగొండ ఉప్పలయ్య తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు క్రీడా పోటీలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. మండల స్థాయిలో ఎన్నికైన విద్యార్థులు ఈ నెల 23న జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం దేసు సతీష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు కోసరి సరిత, సాంబరాజు, గఫూర్, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.